# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | మంగళవారం, 29 - అక్టోబర్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 84 | పేజీలు 08 | వెల : 6/-


## రాజ్ పాకాలకు హైకోర్టులో ఊరట

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

జన్వాడ ఫా మ్‌హౌజ్ కేసులో రాజ్ పాకాలకు హైకోర్టులో సోమవారం ఊరట లభించింది. రెండు రో జుల వరకు రాజ్‌పాకాలను అరెస్టు చేయవద్ద ని పోలీసులను కోర్టు ఆదేశించింది. అలా గే పోలీసుల దర్యాప్తునకు సహకరించాలని కూ డా మరోవైపు రా జ్ పాకాలను హైకోర్టు ఆదేశించింది. పోలీసుల దర్యాప్తులో లోపా లు ఉన్నట్టు రాజ్ పాకాల తరపు న్యా యవాది కో ర్టుకు నివేదించడంతో రెండు రో జుల పాటు అరెస్టు చేయకూడదని పోలీసులను ఆదేశిస్తున్నట్టు హైకోర్టు స్పష్టం చేసిం ది. జన్వాడ ఫా మ్ హౌస్‌లో రాజ్ పాకాల ముందస్తు అనుమతి లేకుండా విందు ఏర్పా టు చేయడం, ని బంధనలకు మించి డ్యూటీ చెల్లించని విదేశీ మద్యం వినియోగించడం, అక్కడ జరిగిన విందులో ఒక వ్యక్తి డ్రగ్స్ తీ



సుకున్నట్టు పోలీసులు ఏ 1గా రాజ్ పాకాలపై పోలీసులు, ఎక్సైజ్ శాఖలు వేర్వేరుగా కేసులు న మోదు చేయడంతో, తనను అరెస్టు చేయవద్దని ఆయన హైకోర్టును ఆశ్రయించారు. లంచ్ మోషన్‌లో దాఖలైన ఈ పిటిషన్‌పై హైకోర్టు అటు పోలీసులకు, ఇటు రాజ్ పాకాలకు ఇరు పక్షాలకు ఆదేశాలు జారీ చేసింది. తనను పో లీసులు అక్రమంగా ఈ కేసులో ఇరికించే ప్ర యత్నం చేస్తున్నారని, తనను అరెస్ట్ చేయకుండా ఆదేశించాలని రాజ్ పాకాల హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం, పోలీసుల ఎదుట హాజయ్యేందుకు ఆయనకు (రాజ్ పాకాల) రెండు రోజుల వ్యవధి హైకోర్టు ఇచ్చింది. బాధితుడు రాజ్ పాకాల తరఫున మయూర్‌రెడ్డి వాదనలు వినిపించగా, తన నూతన గృహ ప్రవేశాన్ని పురస్కరించుకొని బంధువులకు,

మిగతా 6లో..


## ఏఎన్నార్ జాతీయ అవార్డు అందుకున్న చిరంజీవి

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**



2024 సంవత్సరానికిగానూ మెగాస్టార్ చిరంజీవిని ఏఎన్నార్ జాతీయ అవార్డు వరించింది. అన్నపూర్ణ స్టూడియోలో జరిగిన అక్కినేని జాతీయ పురస్కార వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్.. చిరంజీవికి పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ వేడుకకు చిరంజీవి కుటుంబ సభ్యులు, నాగార్జున కుటుంబ సభ్యులతోపాటు పలు వురు నటులు, నిర్మాతలు, దర్శకులు హాజరయ్యారు. తన తండ్రి అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి సందర్భంగా నాగార్జున ఆ అవార్డును ప్రకటించిన సంగతి తెలిసిందే.

## వచ్చే ఏడాది జనగణన ?



### 2028లో నియోజకవర్గాల పునర్విభజన!

**న్యూఢిల్లీ :** సుదీర్ఘ కాలంగా వాయిదా పడుతూ వస్తున్న జనగణనను వచ్చే సంవత్సరం ప్రారంభించాలని ఎన్డీఏ ప్రభుత్వం భావిస్తోంది. దీనిని 2026లో పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఆ తర్వాత లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను కూడా 2028లో పూర్తిచేయ బోతోంది. జనాభా లెక్కల సేకరణను ప్రారంభించేందుకు ఇప్పటికే సన్నాహాలు జరుగుతున్నాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అయితే జనగణనలో కులగణనను చేర్చరు. బీహార్, మరికొన్ని రాష్ట్రాలలో శాసనసభ ఎన్నికలు జరగాల్సి ఉన్నందున వాటికి ముందు జనగణనపై ప్రతిపక్షాలు గళం విప్పకుండా చేసేందుకే ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చిందని తెలిసింది. వాస్తవానికి 2021లోనే జనగణన ప్రారంభం కావాల్సి ఉంది. కానీ కోవిడ్ కారణంగా అది వాయిదా పడింది. దేశంలో చివరిసారిగా 2011లో జనాభా లెక్కల సేకరణ జరిగింది. ఆ తర్వాత ప్రతిపక్షాలు డిమాండ్ చేసినప్పటికీ ప్రభుత్వం జనగణన చేయలేదు. మరోవైపు కులగణనపై కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షం మోడీ ప్రభుత్వంపై విమర్శలు సంధిస్తోంది. అయితే ప్రభుత్వానికి కులగణన జరిపే ఆలోచన ఏదీ లేదని, దానికి బదులు జనగణన జరుపుతుందని తెలుస్తోంది. 1881 నుండి భారత్‌లో ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జనగణన జరుగుతోంది. 2011లో చివరిసారిగా జరిగిన జనాభా లెక్కల సేకరణ ప్రకారం మన దేశ జనాభా 121.1 కోట్లు. గత సంవత్సరం ఐక్యరాజ్యసమితి విడుదల చేసిన నివేదిక ప్రకారం భారత్ జనాభా 142 కోట్లకు చేరింది. తద్వారా చైనాను అధిగమించి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా అవతరించింది. కాగా లోక్‌సభకు తదుపరి ఎన్నికలు 2029లో జరగాల్సి ఉంది. దానికి ముందే నియోజకవర్గాల పునర్విభజన పూర్తవుతుందని ప్రభుత్వ అధికారి ఒకరు తెలిపారు. అందుకోసం ప్రభుత్వం ఓ కమిషన్‌ను ఏర్పాటు చేస్తుంది. ఇప్పటి వరకూ దేశంలో 1952, 1963, 1973, 2002 సంవత్సరాలలో పునర్విభజన కమిషన్లు ఏర్పడ్డాయి.



## గృహ విద్యుత్ చార్జీలు పెరగలే!



- ఫిక్సెడ్ చార్జీలు పెంపు
- గృహ వినియోగదారులకు మినహాయింపు
- ప్రభుత్వ సబ్సిడీ రూ.11,499.52 కోట్లు
- సర్కారు శాఖల బకాయిలు రూ.25వేల కోట్లు
- 8 పిటిషన్లపై టీజీఈఆర్సీ ఉత్తర్వులు

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

విద్యుత్ వినియోగ చార్జీలు పెంచాలన్న డిస్కంల ప్రతిపాదనలను తెలంగాణ విద్యుత్ ని యంత్రణ మండలి (ఈఆర్సీ) తిరస్కరించింది. 300 యూనిట్లు దా టితే 10 నుంచి 50 శాతానికి ఫిక్స్‌డ్ ఛార్జీలు పెంచేందుకు అ నుమతి ఇవ్వాలని డిస్కంలు ఈఆర్సీ ముందు ప్రతిపాదన చే శా యి. సుదీర్ఘ చర్చల అనంతరం డిస్కంల ప్రతి పాదనను ఈ ఆర్సీ తిరస్కరించింది. డిస్కమ్‌లు చేసిన 8 ప్రతిపాదనలపై తమ అభిప్రాయాన్ని స్పష్టం చేశామని తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ టి.శ్రీరంగారావు తెలిపారు. సోమవారం పొద్దుపోయిన తర్వాత నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియంత్రణ మండలి తీసుకున్న పలు నిర్ణయాలను వెల్లడించారు. ఇతర రాష్ట్రాల్లో కరెంట్ ఛార్జీలు ఎలా ఉన్నాయనే వివరాలతో డిస్కంలు ఈఆర్సీకి తాజాగా నివేదికను అందజేశాయని ఆయన వెల్లడించారు. ఈ నివేదికను ఈఆర్సీ విచారణ పూర్తి చేసి, పరిశీలన అనంతరం పెంపు ప్రతిపాదనలను తిరస్కరించిందని తెలిపారు. 300 యూనిట్ల పైబడిన వారికి ఫిక్స్‌డ్ చార్జీలు పెంచాలని వచ్చిన ప్రతిపాదనను తిరస్కరించామని, 800 యూనిట్లపైబడిన వారికి ఫిక్స్‌డ్ చార్జీలు పెంచేందుకు అంగీకరించామని తెలిపారు.

మిగతా 6లో..

## 13 మంది ఐఏఎస్‌ల బదిలీ

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

రాష్ట్ర ప్రభుత్వం అధికారయంత్రాంగంలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. ఒకే రోజు 13మంది ఐఎఎస్, ము గ్గురు ఐఎఫ్ఎస్, 70మంది డిప్యూటీకలెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేసింది. నల్లగొండ జిల్లా కలెక్టర్‌గా త్రిపాఠి, రంగారెడ్డి కలెక్టర్‌గా నారాయణ రెడ్డి, యాదాద్రి కలెక్టర్‌గా హనుమంత రావు, మున్సిపల్ శాఖ డైరెక్టర్‌గా టికె శ్రీదేవి, సిసిఎల్ఏ డైరెక్టర్‌గా మందా మకరందు, ఐ అండ్ పిఆర్ స్పెషల్ కమిషనర్‌గా ఎస్. హరీష్,నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా దిలీప్ కుమార్, టూరిజం డైరెక్టర్‌గా హనుమంతు, ఆర్ అండ్ ఆర్, భూసేకరణ కమిషనర్‌గా వినయ్ కృష్ణారెడ్డి, వైద్య, ఆరోగ్యశాఖ సంయుక్త కార్యదర్శిగా ఆయేషా మస్రత్ ఖన్నం, వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్‌గా నిఖిల్ చక్రవర్తి, డెయిరీ కార్పొరేషన్ ఎండిగా చంద్రశేఖర్ రెడ్డి, క్రీడాశాఖ డైరెక్టర్‌గా సోని బాలాదేవీ, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ ఎండిగా కొర్రా లక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఎండిగా ఎన్. క్షితిజ, జీహెచ్ఎంసీ అర్బన్ ఫారెస్ట్రీ అదనపు కమిషనర్‌గా సుభద్రాదేవి, వికారాబాద్ ఎఫ్‌డిఓగా జి.జ్ఞానేశ్వర్లకు బాధ్యతలు అప్పగించారు.ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా నేపథ్యంలోనే సోమవారం ఏకంగా 70 మంది డిప్యూటీ కలెక్టర్లు , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ల బదిలీ అయ్యారు. ఒకేసారి ఇంత పెద్ద సంఖ్యలో బదిలీ కావడం చర్చనీయాంశంగా మారింది.

## బుచ్చమ్మది.. రేవంత్ చేసిన హత్య



సీఎం, హైడ్రాపై కేసు పెట్టాలి: కేటీఆర్

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

"హైడ్రా ఎక్కడ తన ఇల్లు కూల్చివేస్తుందో అని మూడు రోజులపాటు ఆందోళన చెందిన బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకుంది. ఇది ముమ్మాటికీ హైడ్రా అనే అరాచక సంస్థ ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి చేయించిన హత్య. రేవంత్, హైడ్రాపై హత్య కేసు నమోదు చేయాలి" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైడ్రాను బ్లాక్ మెయిల్ సంస్థగా మార్చి, పేదల ఇళ్లను కూల్చుతూ కాంగ్రెస్ ప్రభుత్వం భయానక వాతావరణం సృష్టిస్తోందన్నారు. కూకట్‌పల్లిలో ఆత్మహత్యకు పాల్పడిన బుచ్చమ్మ కుటుంబాన్ని సోమవారం కేటీఆర్ పరామర్శించారు. బుచ్చమ్మ కుటుంబ సభ్యులకు వైద్య సాయం అందించేందుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. బుచ్చమ్మ భర్తకు రూ.50 వేలు అందించారు. అదేవిధంగా మాదాపూర్‌లోని సున్నం చెరువులో హైడ్రా అధికారులు కూల్చివేసిన ఇళ్ల బాధితులను కేటీఆర్ పరామర్శించారు. ఇల్లు కోల్పోయిన చిన్నారి వేదశ్రీతో మాట్లాడారు. చిన్నారికి స్కూల్ బ్యాగ్, పుస్తకాలు, ఆర్థికసాయం అందజేశారు. అనంతరం కేటీఆర్ మాట్లాడారు. సీఎం సోదరుడి ఇంటికి నోటీసులు ఇచ్చిన అధికారులు.. పేదల ఇళ్లను నేరుగా ఎలా కూలుస్తారని నిలదీశారు. ఆర్థిక మంత్రికి.. హైడ్రాకు ఏం సంబంధమని ప్రశ్నించారు. ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో ఐదుగురు బిల్డర్ల పేర్లు ఎలా చెబుతారని కేటీఆర్ ప్రశ్నించారు. కాగా, "కాంగ్రెస్ పాలనలో బంగారు తెలంగాణ బక్కచిక్కిన రాష్ట్రమైంది. నీ కాసుల కక్కుర్తి నిర్ణయాలతో రాష్ట్రం అధోగతిపాలైంది" అంటూ సీఎం రేవంత్‌రెడ్డిపై ఎక్స్ వేదికగా కేటీఆర్ మండిపడ్డారు. "దసరాకే కాకుండా.. దీపావళికి కూడా రైతులను దివాళా తీయిస్తారా? కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం మూలుగుతున్నా.. వడ్లు కొనాలని అధికారులను ఆదేశించడం లేదు. ఇకనైనా ధాన్యం కొనుగోళ్లు చేపట్టండి" అని అన్నారు.

TIMES OF VARTHA (29-10-2024)MADK_times of varha main (13-2).qxd 10/29/2024 6:36 AM Page 2



## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



### జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

### ప్రజావాణికి 65 ఫిర్యాదులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 65 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎడపల్లి సొసైటీలో ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ఆధ్వర్యంలో ఎడపల్లి, ఠాణాకలాన్ గ్రామాల్లో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం సొసైటీ చైర్మన్ పోలమల్కారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలమల్కారెడ్డి మాట్లాడుతూ..జిల్లా కలెక్టర్, డీసీఓల సూచనల మేరకు 17కంటే తక్కువ తేమ శాతం ఉండేవిధంగా తూర్పారపెట్టి నాణ్యమైన వడ్లను కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులను కోరారు. ప్రభుత్వం నిర్ణయించిన ఏ-గ్రేడ్ ధాన్యానికి రూ. 2320లు బి-గ్రేడ్ ధాన్యానికి రూ. 2300లు మద్దతు ధర పొందాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్ర యించి ప్రభుత్వం ప్రకటించిన విధంగా క్వింటాలుకు రూ. 500 బోనస్ పొందాలని సూచించారు.రెవెన్యూ సివిల్ సప్లై అధికారుల సహకారంతో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని విజయవంతం చెయ్యాలని చైర్మన్ పోలమల్కారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో బోధన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొబ్బిలి శ్రీనివాస్,వ్యవసాయ అధికారి సిద్దిరామేశ్వర్,సొసైటీ డైరెక్టర్లు కమలాకర్ రెడ్డి, ప్రభాకర్,లక్ష్మి, మాజీ ఎంపిటిసి ఆకుల సురేష్,రైతులు బిల్ల అనిల్, మధుసూదన్ రెడ్డి, కాపునాగేష్, రవీందర్ గౌడ్, హన్మాండ్లు,సెక్రటరీ రాజారాం,సిబ్బంది శ్రీనివాస్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## పట్టాలు ఇప్పించాలని సబ్ కలెక్టర్‌కు వినతి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

సాలూర మండలంలోని మందర్న గ్రామంలో గత 30 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూమికి పట్టాలు ఇవ్వాలని సాగు చేసుకుంటున్న రైతులతో కలిసి ఎమ్మార్పీఎస్ నాయకులు బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో కు సోమవారం వినతిపత్రం అందజేశారు.గుంట భూమి లేని నిరుపేదలు ముప్పై ఏళ్లుగా ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్నారని, వారికి పట్టాలు ఇప్పించి ఆదుకోవాలని వినతిలో కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు విద్యాసాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నియోజకవర్గం ఇన్చార్జి నాగురావు, బీసీ సంఘం నాయకులు సుధాకర్ పటేల్, అంబేద్కర్ సంఘం నాయకులు మిలింద్, భీమ్రావు, కురుమ సంఘం నాయకులు శెట్టిగుండ గోనెవర్ చందు, అఖిల్, అబ్బయ్య, డ్వాక్రా సభ్యులు, గ్రామ పెద్దలు రమేష్, ప్రభు తదితరులు ఉన్నారు.

## టపాసుల దుకాణాల వద్ద అగ్ని ప్రమాదాలపై అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసిన టాపకాయల దుకాణదారులకు సోమవారం అగ్నిమాపక సిబ్బంది అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రయోగం ద్వారా తెలియజేశారు. అగ్ని ప్రమాదాలు జరిగిన సందర్భంలో స్పందించాల్సిన అంశం పై దుకాణాల నిర్వాహకులకు అగ్ని మాపక సిఐ గంగా దాస్ వివరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వెంకటనారాయణ, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత స్ఫూర్తిని ప్రోత్సహించడం "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" లక్ష్యం







### ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

### "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" ఫొటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పైడీ రాకేష్ రెడ్డి

### విజేతలకు బహుమతులు ప్రధానం, అలరించిన ఒగ్గు కథ

టైమ్స్ అఫ్ వార్త-నిజామాబాద్ సిటీ/ఆర్మూర్

ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" పై ఛాయా చిత్ర ప్రదర్శనను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడీ రాకేష్ రెడ్డి సోమవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, ఫీల్డ్ ఆఫీస్ నిజామాబాద్ ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈబీఎస్‌బీ కింద జత చేసిన హర్యానా, తెలంగాణ రాష్ట్రాలలోని వివిధ ఆసక్తికరమైన అంశాలు, కళా రూపాలు, వంటకాలు, పండుగలు, స్మారక చిహ్నాలు, పర్యాటక ప్రదేశాలు, క్రీడలు మొదలైన వాటిని తెలియజేసేలా ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ ఎగ్జిబిషన్ 2024 అక్టోబర్ 28 నుంచి 29 వరకు ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో వీక్షించేందుకు అందుబాటులో ఉంటుంది. ఈ సందర్భంగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడీ రాకేష్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా ఏక్‌భారత్ - శ్రేష్ఠభారత్ పై ఛాయా చిత్ర ప్రదర్శనను ఆర్మూర్ డిగ్రీ కాలేజ్ లో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ఫోటో ఎగ్జిబిషన్ ఈ నెల 28, 29వ తేదీలలో రెండు రోజులు పాటు కొనసాగుతోందన్నారు. దేశ సమైఖ్యత, సమగ్రతను పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఏక్ భారత్ - శ్రేష్ఠ భారత్ నిర్వహిస్తుందన్నారు. విద్యార్థులు, యువతల్లో దేశభక్తి, స్వాతంత్ర ఉద్యమం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తుందన్నారు. ఆయా రాష్ట్రాల కళ, సంస్కృతి, ఆహారపు అలవాట్లు పట్ల అవగాహన కల్పించడంతోపాటు వివిధ ప్రాంతాల ప్రజల మధ్య సహృధ్భావ వాతావరణం నెలకొల్పడం ఈ కార్యక్రమ లక్ష్యం అన్నారు. వివిధ రాష్ట్రాలు, విభిన్న ప్రాంతాలు, సంస్థానాలను విలీనం చేసి ఏక భారత్ సాధ్యం చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా 2015 అక్టోబరు 31న గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏక్ భారత్ - శ్రేష్ఠ భారత్ (ఈబీఎస్‌బీ) ని ప్రారంభించారనీ తెలిపారు. ఈ జంట రాష్ట్రాల సుసంపన్న సాంస్కృతిక వారసత్వానికి ప్రాచుర్యం కల్పించడంలో, ప్రజలకు ప్రజలకు మధ్య సంబంధాలు పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహద పడతాయన్నారు. రెండు రాష్ట్రాల ప్రజలను కలిపి మన సంపన్న, విభిన్న సాంస్కృతిక వారసత్వం గురించి అవగాహన కల్పించగల ఈ చొరవ తీసుకున్నందుకు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ను ఆయన అభినందించారు.

### బహుమతులు ప్రదానం

"ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" పై నిర్వహించిన వ్యాసరచన, రంగోలి పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ముఖ్య అతిథిలు చేతులు మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. అంతకు ముందు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో కళాకారులు ఒగ్గుకథ నృత్య ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి. ధర్మ నాయక్, తెలంగాణ విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ రవీంద్రా రెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై. వేణు ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయనాథ రెడ్డి, తెలంగాణ మైనారిటీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నహీదా ఫిర్దౌస్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అకడమిక్ డాక్టర్ ఎన్. అంబర్ సింగ్, సీబీసీ ఏపీఏ రషిద్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్ షిప్ బకాయిల కోసం విద్యార్థుల ఆందోళన



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



కళాశాల విద్యార్థులకు చెందిన స్కాలర్ షిప్ లు,ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ బోధన్ పట్టణంలో విద్యార్థులు ఆందోళన కార్యక్రమం చేపట్టారు .అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థులు కొత్త బస్టాండ్ వద్ద నుండి ర్యాలీగా పెద్ద ఎత్తున అంబేద్కర్ చౌరస్తా వద్దకు చేరుకొని ప్రధాన రహదారిపై బైటాయించి నినాదాలు చేశారు.ఈ సందర్భంగా అఖిల భారత విద్యార్థి పరిషత్ విభాగ్ కన్వీనర్ శశిధర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం 7200 కోట్ల రూపాయలు విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ చెల్లించాల్సి ఉందని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. బకాయిలు చెల్లించకపోవడంతో పేద మధ్య తరగతి విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అదే విధంగా ప్రైవేటు పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం ప్రకారం కళాశాలలో 25 శాతం సీట్లు కేటాయించాలని కోరారు. గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో విద్యార్థులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి నూనెలా కూనల్, ప్రవీణ్, సంజయ్, ఓంకార్, వెంకటేష్,వెంకటరెడ్డి,రవితేజ,మనోజ్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## చేప పిల్లల పంపిణీలో కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకం

### గత టిఆర్ఎస్ పాలనలో లక్షల్లో పంపిణీ చేసి కోట్లల్లో పంపిణీ చేశామని అబద్ధాలు చెప్పింది

### ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి వ్యాఖ్యలు గంగపుత్రులు, కాంగ్రెస్ పార్టీ మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయి

### వ్యాఖ్యలను ఉపసంహరించుకోని పక్షంలో దిష్టిబొమ్మ దహనం

### విలేకరుల సమావేశంలో జిల్లా ఫిషెర్మాన్ అధ్యక్షుడు శ్రీనివాస్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ పథకం ద్వారా అందజేసే చేప పిల్లల పంపిణీలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో పారదర్శకంగా పంపిణీ చేస్తుందని ఫిషర్మెన్ అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఫిషర్మన్ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ కాంగ్రెస్ భవన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 8వ తారీఖున చేప పిల్లల పంపిణీలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రారంభించిన తర్వాత రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి చేప పిల్లల పంపిణీ చేసిన తర్వాత 15 రోజులుగా పారదర్శకంగా గంగాపుత్రులకు నాణ్యతతో కూడిన, కౌంటింగ్ పద్ధతి ద్వారా చేప పిల్లల పంపిణీ కార్యక్రమం జరుగుతుండగా టిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి జిల్లా గంగపుత్రులకు నాణ్యమైన సీడ్ లేదని, సగమే ఇస్తున్నారని గంగపుత్రుల మనోభావాలను కాంగ్రెస్ పార్టీ దెబ్బతీస్తుందని అబద్ధపు ఆరోపణలు చేస్తూ మాట్లాడటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. గతం టిఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన చేప పిల్లల పంపిణీలో గంగపుత్రులు ఆర్థికంగా ఎదగలేదని, కోటల్లో చేప పిల్లలు పంపిణీ చేస్తున్నాం అని లక్షల్లో కూడా పంపిణీ చేయలేదని, అదేవిధంగా జిల్లాలో ఆర్పపల్లిలోనీ గంగాపుత్రుల భూమి అన్యక్రాంతానికి గురికవడానికి కారణం టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అని, దానిని జిల్లా గంగపుత్రులు గ్రహించి హైకోర్టు నుంచి స్టే తీసుకురావడం జరిగిందన్నారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు కలెక్టర్ ను కలిస్తే వారు సర్వే చేయించడం వల్ల 4 ఎకరాల 24 గంటల భూమి మత్స్యకారులకు చెందుతుందని కలెక్టర్ సూచనలు ఇచ్చారన్నారు. అధికారం లేకపోవడం వల్ల మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్న ప్రశాంత్ రెడ్డికి తగ్గిన బుద్ధి చెప్పే రోజు వస్తుందని హెచ్చరించారు. ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ లేని పక్షంలో దిష్టి బొమ్మ దహనం చేస్తామని హెచ్చరించారు. గంగాపుత్రులకు ఇతర కులస్తులకు చిచ్చు పెట్టింది టిఆర్ఎస్ పార్టీ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ప్రమోటర్ శ్రీనివాస్, అన్నయ్య శ్రీనివాస్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి తావులేకుండా తెలంగాణ యూనివర్సిటీని అభివృద్ధి చేయండి



పలు సమస్యలు పరిష్కరించాలని వైస్ ఛాన్సలర్‌కు పిడిఎస్‌యు వినతి

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ/డిచ్పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, యూనివర్సిటిలో అవినీతికి తావులేకుండా చూడాలని తెలంగాణ యూనివర్సిటీ పిడిఎస్‌యూ కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ యాదగిరి రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ కబ్జాకు గురవుతున్న యూనివర్సిటీ భూములపై న్యాయపరంగా ముందుకు పోవాలని, గర్ల్స్ హాస్టల్ పనులు త్వరగా ప్రారంభించాలని, యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కాలేజీ నిర్మించాలని, విద్యార్థుల నుంచి మెస్ ఛార్జీలు వసూలు చేయొద్దని, రెగ్యులర్ నియామకాలు జరగాలని, క్రీడల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి క్రీడా పరికరాలు అందుబాటులో ఉంచాలని, హెల్త్ సెంటర్ లో స్టాఫ్, మెరుగైన భోజనం అందించాలని, ఇంటిగ్రేటెడ్ కోర్సుల సర్టిఫికెట్లకు ఎటువంటి డబ్బులు తీసుకోవద్దని, రెగ్యులర్ క్లాసులు జరిగేటట్టు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యి జిల్లా ఉపాధ్యక్షుడు ప్రిన్స్, యూనివర్సిటి కార్యదర్శి జయంతి, తెలంగాణ యూనివర్సిటీ పి.డి.ఎస్.యూ నాయకులు రవీందర్, అక్షయ్, బిందు, ఆకాశ్, మోహిత్, విజయ్, నితిన్, హనుమండ్లు , రాకేష్, చందు, తరుణ్, సాయి, బాలాజీ, పాల్గొన్నారు.





# సిపిఎం జిల్లా కమిటీ నూతన కార్యవర్గం ఏర్పాటు

**జిల్లా కార్యదర్శిగా రమేష్ బాబు 3వ సారి ఎన్నిక**

**పేదలకు ఇళ్ళు, ఇళ్ల స్థలాలు, పోడు భూముల పట్టాల కోసం ఆందోళన చేపడతాం**

**వీడి కార్మికుల ఉపాధి కోసం పరిశ్రమలను స్థాపించాలి**

**షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో నిధులు కేటాయించాలి**

**గ్రామ అభివృద్ధి కమిటీల ఆగడాలను అరికట్టేందుకు కమిటీలను నిషేధించాలి**

**వీటి అమలు కోసం మూడు సంవత్సరాల పాటు కార్యవర్గం పనిచేస్తుంది**

**నూతన కార్యవర్గ సమావేశంలో పలు తీర్మానాలు**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సిపిఎం పార్టీ జిల్లా కమిటీ నూతన కార్యవర్గం ఏర్పాటయింది. ఈనెల 26, 27 తేదీలలో సిపిఎం పార్టీ జిల్లా మహాసభలు జిల్లా కేంద్రంలో నిర్వహించారు. మొదటి రోజు ర్యాలీ, బహిరంగ సభ జరిగిన అనంతరం ఎంపిక చేసిన ప్రతినిధులతో మాహాసభ కొనసాగింది. ప్రతినిధుల సభలో సంవత్సరాల కార్యక్రమాల నివేదికను ప్రవేశపెట్టిన అనంతరం రంగాల వారీగా, ప్రాంతాలవారీగా ప్రతినిధులు చర్చించి తమ అభిప్రాయాలను తెలియజేశారు. అనంతరం 27న సాయంత్రం నూతన జిల్లా కమిటీని 14 మందితో ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా ఏ. రమేష్ బాబు మూడో సారి ఎన్నుకోవడం విశేషం. ఈ కార్యవర్గంలో కార్యదర్శివర్గ సభ్యులుగా పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్, శంకర్ గౌడ్, వెంకటేష్, నాగన్న లను, జిల్లా కమిటీ సభ్యులుగా వేషాల గంగాధర్, నన్నే సాబ్, జంగం గంగాధర్, సుజాత, కొండ గంగాధర్, విగ్నేష్, సురేష్, రామ్మోహన్రావు ఉన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటైన నూతన కార్యవర్గ సభ్యుల వివరాలను జిల్లా కార్యదర్శి రమేష్ బాబు పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వివరించారు. మహాసభలో జిల్లాకు సంబంధించిన వివిధ సమస్యల పై చర్చించి వాటిని వివరిస్తూ జిల్లాలో ఇండ్లు లేని నిరుపేదలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు, ఇండ్ల స్థలాల కొరకు అనేక మార్లు పోరాటాలు నిర్వహించినప్పటికీ ప్రభుత్వాలు స్పందించకపోవడంతో ఇంటి అద్దెలను భరించలేక ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు దశాబ్దాల తరబడి ఇంటి పట్టాలను మంజూరు చేయకపోవడం పేదల పట్ల ఈ ప్రభుత్వాలకు ఉన్న వైఖరిని అర్థం చేస్తుందన్నారు. రాబోయే కాలంలో పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఆందోళనలో నిర్వహించాలని నిర్ణయించామన్నారు. అదేవిధంగా జిల్లాలో అత్యధికంగా పనిచేస్తున్న బీడీ కార్మికులకు రోజురోజుకు పని దినాలు తగ్గిపోయి ఆదాయాలు పడిపోతున్నాయని, ప్రభుత్వమే బీడీ పరిశ్రమను ఇప్పించడానికి కార్మికులకు ఉపాధి అవకాశాలను పెంచటానికి ఆలోచించాలని, కార్మికుల పక్షాన పోరాటాలు నిర్వహించడానికి నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లాలో మూసివేసిన నిజాం షుగర్ ఫ్యాక్టరీని, నిజామాబాద్ కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో నిధులు కేటాయించి పునరుద్ధరించాలని, దాని వలన రైతులు, కార్మికులకు ఉపయోగపడుతుందని, అందుకొరకు ప్రభుత్వాల మీద ఒత్తిడి తేవడానికి పార్టీ తరపున ఆందోళన నిర్వహించడానికి నిర్వహించామన్నారు. జిల్లాలో పండే చెరుకు, మొక్కజొన్న, వరి పంటలకు మద్దతు ధర బోనస్ ను చెల్లించాలని చర్చించారు. పసుపు బోర్డును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేసి పసుపు ధరను కేంద్రం నిర్ణయించి అమలు జరపాలని డిమాండ్ తో పోరాటాలు నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు. పై సమస్యలతో పాటు నిజాంసాగర్ ఆయకట్టు పరిరక్షణ కొరకు సింగూరును నిజాంసాగర్ రిజర్వాయర్ గా కొనసాగించాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు స్కీమ్ వర్కర్ల సమస్యల పై కాంట్రాక్టు ఉద్యోగుల కార్మికుల సమస్యల పై పోరాటాలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా జిల్లాలో గ్రామాభివృద్ధి కమిటీల ఆగడాలను అరికట్టడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో గ్రామాభివృద్ధి కమిటీలను నిషేధించాలని డిమాండ్ చేస్తూ పేదలు బలహీన వర్గాల పైన జరుగుతున్న దాడులను అరికట్టాలని, అందుకొరకు వారి పక్షాన పోరాటాలు కొనసాగించాలన్నారు. ఈ మహాసభ తీసుకున్న కర్తవ్యాల అమలు కోసం రాబోయే మూడు సంవత్సరాలు పార్టీ జిల్లా కమిటీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్, శంకర్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు జంగం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు నిజామాబాద్‌లో బీసీ కమిషన్ బృందం ప్రజాభిప్రాయ సేకరణ



**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాపై ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల అభిప్రాయాలను సేకరించేందుకు వీలుగా తెలంగాణ బీసీ కమిషన్ సభ్యుల బృందం ఈ నెల 29న మంగళవారం నిజామాబాద్ కు విచ్చేస్తోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం తెలిపారు. ఉమ్మడి జిల్లాకు సంబంధించి నిజామాబాద్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కలెక్టరేట్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలోని తెలంగాణ బీసీ కమిషన్ ప్రజాభిప్రాయ సేకరణ జరుపనుందని వెల్లడించారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిజామాబాద్ జిల్లాకు చెందిన వారు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు తమ అభిప్రాయాలను కమిషన్ కు తెలియజేయవచ్చని కలెక్టర్ సూచించారు. నిర్దేశిత నమూనాలో వెరిఫికేషన్ అఫిడవిట్ తో పాటు ఆరు సెట్లను తెలుగు లేదా ఆంగ్ల భాషలో ఇవ్వాల్సి ఉంటుందని, వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్, సాక్ష్యాలను, సంబంధిత కేసుల వివరాలను పేర్కొంటూ, సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలను కమిషన్ కు నివేదించవచ్చని తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణ కోసం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు.

# మెడికల్ కాలేజ్ కు డెడ్ బాడీ అప్పగించిన రెడ్ క్రాస్ సొసైటీ



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రెడ్ క్రాస్ సొసైటీ నిజామాబాదు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలకు డెడ్ బాడీని అప్పగించారు. బోధన్ లో స్వర్గస్తురాలైన కమల మృత దేహాన్ని వారి కూతుర్ల ఆదేశానుసారం నిజామాబాదు జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రయోగశాలకు అప్పగించారు. కమల పదిహేను రోజుల ముందే తన కూతుర్లు స్వర్ణలత, హేమలతకు తన తదనంతరం తన మృతదేహాన్ని ప్రయోగశాలకి ఇవ్వమని కోరడంతో వారు తన తల్లి కమల మృతదేహాన్ని రెడ్ క్రాస్ నిజామాబాదు జిల్లా శాఖ ద్వారా నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రయోగశాలకు ప్రొఫెసర్ రవీనా పాల్, ప్రొఫెసర్ డాక్టర్ బాల్ రాజ్ కు అప్పగించారు. ఇప్పటివరకు రెడ్ క్రాస్ ద్వారా 14 మృతదేహాలను ప్రభుత్వ కళాశాలకు అందజేసినట్లు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బుస్స ఆంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్, కమల కూతుర్లు స్వర్ణ లతా గోపి, హేమలత కృష్ణ, బంధువులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాపురెడ్డికి ఘన నివాళి అర్పించిన నిజామాబాద్ ఆఫీసర్స్ క్లబ్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రముఖ వైద్యులు, తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమకారుడు డాక్టర్ జె. బాపురెడ్డి మృతి జిల్లాకు తీరని లోటని తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్, నిజామాబాద్ అఫ్పీసర్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు తాహెర్ బిన్ హంధాన్ అన్నారు. నిజామాబాద్ ఆఫీసర్స్ క్లబ్ లో సోమవారం నిర్వహించిన సంతాప సమావేశంలో బాపురెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్యుడుగా ఎంతోమందికి వైద్య సేవలు అందించి ప్రాణాలు పోసి జిల్లా ప్రజల మన్ననలు పొందారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. తన దగ్గరకు వచ్చిన పేషేంట్స్ కు, సామాన్య ప్రజలకు తెలంగాణ భావజాలం నింపిన వ్యక్తి అని ఆయన తెలిపారు. సమావేశంలో క్లబ్ కార్యదర్శి చిల్వేరి సత్య నారాయణ, సంయుక్త కార్యదర్శి వెంకట్ రాములు, కోశాధికారి గంగా కిషన్, సభ్యులు ఈగ గంగారెడ్డి, దేవిదాస్, రాంరెడ్డి, భూపాల్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, శరత్, ఏటీఎస్ శ్రీనివాస్, కృష్ణారావు, రవిరాజ్, రమణారెడ్డి, గంగాధర్ గౌడ్, బోస్లె, అంగిరేకుల సాయిలు తదితరులు పాల్గొని బాపురెడ్డి క్లబ్ కు చేసిన సేవలను కొనియాడారు. అంతకు ముందు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

# బీడీ కార్మికుల జీవన భృతి కోసం సంఘటితంగా ఉద్యమించాలి





**బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ పిలుపు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది బీడీ కార్మికులకు షరతులు లేకుండా జీవన భృతి చెల్లించాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి జిల్లా దొమకొండ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన ముట్టడి కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. సిద్ది రాములు, ఐఎంఎఫ్ టియు రాష్ట్ర నాయకులు అనుసూయ, లక్ష్మ, కె. లింగం, బహుళజన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. అంజనేయులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా దండి వెంకట్ మాట్లాడుతూ గత వారం రోజులుగా కామారెడ్డి నియోజకవర్గంలో వేలాదిమంది బహుజన కులాలకు చెందిన బీడీ కార్మికులు జీవన భృతి చెల్లించాలని ఆందోళనలు చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యేకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో జీవన భృతి చెల్లించాలని డిమాండ్ చేస్తూ జరిగే ఉద్యమంలో బీడీ కార్మికులు సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఎస్. సిద్ది రాములు మాట్లాడుతూ ఈరోజు బీడీ కార్మికులకు ఈ మాత్రం హక్కులు ఉన్నాయంటే అది బీడీ కార్మికుల సమర శీల పోరాటాల వల్లనే తప్ప కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దయదల్చి ఇచ్చినవి కాదన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్ టీయూ దొమకొండ మండల కన్వీనర్ రాజశేఖర్ తోపాటు దాదాపు రెండు వేల మంది బీడీ కార్మికులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు జాప్యంపై అసెంబ్లీలో ప్రశ్నిస్తా





**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్పాల్ సూర్యనారాయణ గుప్తా**

**లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సీఎం సహాయనీది కింద 145 మంది లబ్దిదారులకు రూ.41,75,500ల చెక్కులను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా చేతుల మీదుగా అందజేశారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల జాప్యం తదితర అంశాలపై అసెంబ్లీలో ప్రశ్నిస్తానని అర్బన్ ఎమ్మెల్యే అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడి చికిత్స చేసుకున్న బాధితులకు సీఎం సహాయ నీది ద్వారా 145మందికి 41,75,500 రూపాల విలువ గల చెక్కులు అందించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు ఎక్కువ మొత్తం సీఎంఆర్ఎఫ్ చెక్కులు అర్బన్ నియోజకవర్గానికి వచ్చాయన్నారు. ఎటువంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి సచివాలయానికి పంపించడం జరుగుతుందని అన్నారు. కానీ ఇంకా చెక్కుల జారీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తుందనీ అన్నారు. దాంతో బాధితులకు చికిత్స ఖర్చు ఆర్థిక భారంగా మారుతుందని అన్నారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల జాప్యం, అప్పై చేసుకున్న మొత్తంలో 50% ప్రభుత్వం చెల్లించేలా డిమాండ్ చేస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి న్యాళం రాజు, కార్పొరేటర్లు మాస్టర్ శంకర్, పంచ రెడ్డి ప్రవలిక, సాదుల సాయి వర్ధన్, నిచ్చెంగ్ కృష్ణ, బిజెపి మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మల్లు నందిని సమక్షంలో వివిధ పార్టీల నుండి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

**కాంగ్రెస్ పార్టీలోకి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో సోమవారం వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ ఎత్తున సోమవారం డీప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని సమక్షంలో 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు ఈసందర్భంగా అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని, మాట్లాడుతూ మల్లు భట్టి విక్రమార్క మండుటెండలో పాదయాత్ర చేసి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చేందుకు చాలా కష్టపడ్డారని, తెలిపారు, అభివృద్ధి సంక్షేమ పథకాలు పట్ల ఆకర్షితులయై కాంగ్రెస్ పార్టీలోకి వివిధ పార్టీల నుండి ప్రజలు స్వచ్ఛందంగా చేరుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన తో మహిళలు, రైతులు,నిరుద్యోగులు, విద్యార్థులు,ఆకాంక్షలు నేరవేరుతాయని ఇందిరా డైరీ ని త్వరలోనే మల్లు భట్టి విక్రమార్క ప్రారంభిస్తారని తెలిపారు, ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, టీపీసీసీ మెంబర్ పైడిపల్లి కిషోర్, మాజీ జెడ్పిటిసి మోదుగు సుధీర్, కరివేద సుధాకర్ , పవన్ వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## రైతు ముంగిట్లో సంచార పశు వైద్యశాల



**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంచార పశువైద్యశాల**

**1962 సంచార పశువైద్యశాల సేవలను వినియోగించుకోవాలి**

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలోని సంచార పశువైద్యశాలలు నాలుగు ఉన్నాయి. ఇందులో భాగంగా సంచార పశు వైద్యశాల నిజామాబాద్ కు చెందిన అంబులెన్స్ మాక్లూర్ మండలంలోని మాక్లూర్ తండా గ్రామంలో పశువుకి జంపము జరిగింది. ఆ గ్రామంలోని రైతు వెంటనే సంచార పశు వైద్యశాల సిబ్బందికి సమాచారం అందజేశారు. సమాచారం అందిన వెంటనే నిజామాబాద్ 1962 డాక్టర్ సంస్కృతి, పారవేట్ వినోద్ కుమార్, పైలట్ స్పందించి వెంటనే రైతు తెలిపిన వివరాలను నమోదు చేసుకొని సంఘటన స్థలానికి చేరుకున్నారు. పశువుకు తగిన చికిత్స అందించి రోగానికి సంబంధించిన మందులు అందజేశారు. రైతు సమాచారం ఇచ్చిన వెంటనే సంచార పశువైద్యశాల వెళ్లి ట్రీట్మెంట్ అందించారు. ఈ సందర్భంగా పశువుకు వైద్యం అందించిన సిబ్బందికి రైతు కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా ప్రోగ్రాం మేనేజర్ గాధం మధు కుమార్, జిల్లా కోఆర్డినేటర్ పెంద్యాల శ్రీకాంత్ మాట్లాడుతూ రైతులు సంచార పశు వైద్యశాల వాహనాన్ని వినియోగించుకోగలరని తెలిపారు. ఈ వాహనంలో ఒక డాక్టర్, ఒక పారావెట్, ఒక పైలెట్ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. సంచల పశువైద్యశాల వల్ల రైతు సమాచారం ఇచ్చిన తమ వద్దకే వచ్చి వైద్యం అందించి రోగానికి సంబంధించిన మందులు ఉచితంగానే అందజేస్తామని తెలిపారు. దీనిని పాడి రైతులు, పాడి పశువుల పెంపకదారులు ఉపయోగించుకోవాలని జిల్లా ప్రోగ్రాం

## వినియోగదారుల హక్కుల పరిరక్షణ పోస్టర్ల ఆవిష్కరణ

**కేంద్ర వినియోగదారుల హక్కుల పరిరక్షణ అథారిటీకి ఫిర్యాదు చేసి నష్టపరిహారం పొందవచ్చు**

**జిల్లా పౌర సరఫరాల అధికారి రవీందర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా పౌరసరఫరాల అధికారి రవీందర్ రెడ్డి కేంద్ర వినియోగదారుల హక్కుల పరిరక్షణ అథారిటీకి సంబంధించిన సమాచారాన్ని విడుదల చేశారు. అక్రమ వ్యాపారాలకు సంబందించిన విధానాలు, ఉచిత బహుమతుల వ్యాపారాలు, సెలబ్రిటీల ఫోటోలతో కూడిన వ్యాపార అమ్మకాలు, పండగల సందర్భంలో లక్కీ స్కీమ్ లతో కూడిన వ్యాపారాల వల్ల వినియోగదారులు మోసపోవడానికి అవకాశం ఉన్నందున కేంద్ర వినియోగదారుల హక్కుల పరిరక్షణ అథారిటీకి ఫిర్యాదు చేసి తగిన పరిష్కారం, నష్టపరిహారం పొందవచ్చునని జిల్లా పౌరసరఫరాల అధికారి టి.రవీందర్‌రెడ్డి తెలిపారు. సెలబ్రిటీలు నటించిన వ్యాపారాల వల్ల వినియోగదారులు మోసపోతున్నారని ధృవీకరణ జరిగితే ఆయా వ్యాపార ప్రకటనలలో నటించిన సెలబ్రిటీలు, సినిమా యాక్టర్స్ కు భారీ జరిమానా విధించే అవకాశం ఉందని, వినియోగదారుల హక్కుల పరిరక్షణ ప్రధాన అంశమని ఆయన అన్నారు.

**సీసీపీఏ వినియోగదారుల చైతన్య కమిటీలు ఏర్పాటు చేస్తాం.. సాంబరాజు చక్రపాణి**

ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా హాజరైన వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి మాట్లాడుతూ.. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాతో పాటు, కామారెడ్డి, జగిత్యాల, బోధన్, ఆర్మూరులలో సిసిపిఏ వినియోగదారుల చైతన్య కమీటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కమీటీలలో ఉపాధ్యాయులు, లెక్చరర్‌లు, ఐసిడిఎస్ కార్యకర్తలు, పత్రికా ప్రతినిధులు, రిటైర్డ్ ఉద్యోగులు తప్పనిసరిగా చేరాలని తెలిపారు. అట్టడుగు వర్గాల నుంచి మధ్యతరగతి, ఉన్నత వర్గాల వరకు అందరికీ ఉపయోగపడే వినియోగదారుల చైతన్య కమీటీల ఏర్పాటు తప్పనిసరి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందూరు వినియోగదారుల సంక్షేమ సమితి అధ్యక్ష, కార్యదర్శులు పెందోట అనిల్ కుమార్, సందు ప్రవీణ్, ఉపాధ్యక్షుడు వి. యన్. వర్మ, సంయుక్త కార్యదర్శులు గైనీ రత్నాకర్, ఆర్మూర్ ప్రతినిధులు రాజుల రామనాధం, యాటకర్ల దేవేశ్ పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆద్వర్యంలో క్యాండిల్ ర్యాలీ







టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పోలీసు ఫ్లాగ్ డే ను పురస్కరించుకొని నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమీషనర్ సింధూ శర్మ ఆదేశాల మేరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. అదనపు పోలీస్ కమీషనర్ ( అడ్మిన్ ) కోటేశ్వర రావు ఆద్వర్యంలో ఈ క్యాండిల్ ర్యాలీ జరిగింది. క్యాండిల్ ర్యాలీ ఎల్.ఐ.సి చౌరస్తా నుంచి ప్రారంభించి మున్సిపల్ ఆఫీసు, ఎన్.టి.ఆర్ చౌరస్తా మీదుగా పోలీస్ హెడ్ క్వార్టర్స్ వరకు నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో అదనపు పోలీస్ కమీషనర్ ( ఎ.ఆర్ ) శంకర్ నాయక్, ట్రాఫిక్ ఎ.సి.పి నారాయణ, ఆర్మ్డ్ రిజర్వు ఎ.సి.పి నాగయ్య, టౌన్ సి.ఐ శ్రీనివాస్ రాజ్, రిజర్వు ఇన్స్ పెక్టర్స్ సతీష్ కుమార్, తిరుపతి, శ్రీనివాస్, ఎన్.ఐ.బి ఇన్స్పెక్టర్ ప్రసాద్, సి.ఐలు, ఎస్.ఐలు 1, 2, 3, 4, 5, 6, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బస్సా ఆంజనేయులు, కోశాధికారి కర్పె రవీంధర్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు షకీల్ పాషా, పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వచ్చే స్థానిక ఎన్నికల్లో పేదలకు మేలు చేసే నాయకులను ఎన్నుకోండి



**పేదల అభివృద్దే నాలక్షం**

**కళ్యాణలక్ష్మి, శాదిముబారక్ చెక్కుల పంపనిలో ఆర్మూర్ ఎమ్మెల్లె**

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

వచ్చే స్థానిక ఎన్నికల్లో పేదలకు మేలు చేసే నాయకులను ఎన్ను కోవాలని మాక్లూర్ మండల కార్యాలయములో బాధితులకు కళ్యాణ లక్ష్మి శాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమలో ఆర్మూర్ యోజకవర్గం ఎమ్మెల్లే పైడి రాకేష్ రెడ్డి ప్రజలకు హితవు పలికారు.మాక్లూర్ లో 121 కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణి చేస్తూ ఇప్పడివరకు 3500 చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ చెక్కులవలన నిరుపేదప్రజలకు మేకు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్నిమాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టారణి ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నావంతుగా నియోజక ప్రజలు అదర్యాపడవద్దని అన్నారు. త్వరలోనే రేషన్ కార్డ్స్ పెన్షన్ లేని అర్హులకు పెన్షన్ వచ్చేల కృషి చేస్తానని అన్నారు.ఇండ్లు లేని నిరుపేదలకు త్వరలోనే నిరుపేదలకు ఇండ్లు కట్టిస్తానని అన్నారు.నియోజకవర్గం అభివృద్దే నా లక్ష్మమని అన్నారు. కార్యక్రమంలో మాక్లూర్ మండల ఎం ఆర్ ఒ. శేఖర్,స్పెషల్ఎం ఆఫీసర్ ముత్తెన్న ఎంపీఓ శ్రీనివాస్ డిటిఒ. కార్పొరేటన్ రాయ్ సింగ్,బీజేపీ మండల అధ్యక్షులు రామావత్ సురేష్ ఆర్మూర్ మున్సిపల్ మాజీ చైర్మెన్ కంచెట్టి గంగాధర్ జిల్లానాయకులు గంగోని సంతోష్ గంగోని వినోద్ ముప్పెడ గంగారెడ్డి అనీల్ కులకర్ణి మండల మాజీ ఎంపీటీసీ గోవురు ఒడ్డెన్న మండలనాయకులు రాజేశ్వర్ రమేష్ నాయక్ రాజు వీ8విధగ్రామాల బీజేపీ నాయకులు లబ్ధి దారులు పాల్గొన్నారు మత్తెన్.

## సౌత్ జోన్ కబడ్డీ పోటీలకు జీజీ కాలేజ్ విద్యార్థులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ 2024 - 25 కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిరాజ్ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బాలమణి తెలిపారు. ఇటీవల జరిగిన అంతర్ కళాశాలల పోటీలలో తెలంగాణ యూనివర్సిటీ తరఫున ప్రాతినిధ్యం వహించి అద్భుత ప్రతిభ కనబరిచిన బి. నరేష్, ఆర్. నరేష్, పి. సిద్ధార్థ సౌత్ జోన్ కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ గంగరత్నం వారిని అభినందించారు.

## అనుమతులు లేకుండా టపాసుల దుకాణాలు ఏర్పాటు చేయరాదు : ఎస్సై వంశీ కృష్ణ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

దీపావళి పండుగ పురస్కరించుకొని ఏర్పాటు చేసే టపాసుల దుకాణాలకు దుకాణదారులు సంబంధిత డివిజన్ పోలీస్ అధికారుల నుండి తప్పకుండా అనుమతులు తీసుకోవాలని లేని యెడల ఏర్పాటు చేయరాదని ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి తెలిపారు . ఎడపల్లి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసే టపాసుల దుకాణదారులకు ఎడపల్లి పోలీస్ స్టేషన్ లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసారు.ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... టపాసులు ఏర్పాటు చేసే దుకాణదారులు తప్పకుండా నియమ నిబంధనలు పాటించాలని వారికి సూచించారు, దుకాణాల వద్ద ఫైర్ కు సంబంధించిన జాగ్రత్తలు తప్పక పాటించాలని తెలియజేశారు. టపాసుల దుకాణాల దగ్గర నిప్పును ఆర్పేందుకు తప్పనిసరిగా నీరు,ఇసుక అందుబాటులో ఉంచుకోవాలన్నారు.జనాలతో రద్దీగా ఉండే ప్రాంతాలైన బస్టాప్,కళ్యాణ మండపాలు,ఇతర రద్దీ ప్రాంతాల దగ్గర టపాసుల దుకాణాలు ఏర్పాటు చేయరాదన్నారు. దుకాణాలు ఏర్పాటు చేయాలంటే తప్పకుండా అనుమతులు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎస్సై ఇలియాస్, పోలీస్ సిబ్బంది, టపాసుల దుకాణాల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి తైక్వాండో లో సాయి ప్రసన్నకు గోల్డ్ మెడల్, జాతీయస్థాయికి ఎంపిక



**ఘనంగా సన్మానించిన చైర్మన్ బస్వాపురం లక్ష్మీ నరసయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి టైక్వాండో ఛాంపియన్షిప్ లో నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన సాయి ప్రసన్న గోల్డ్ మెడల్ సాధించింది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో భాగంగా ఇటీవల వికారాబాద్ లో జరిగిన అండర్ 14 బాలికల విభాగంలో తలపడింది. తనదైన శైలిలో ప్రతిభను ప్రదర్శించి తన 29 కేజీల వ్యక్తిగత శరీర బరువు కేటగిరిలో గోల్డ్ మెడల్ ను సొంతం చేసుకుంది. దీంతో నవంబర్ 7 నుంచి 12 వరకు మధ్యప్రదేశ్ లోని విదిశా లో జరగనున్న జాతీయస్థాయి ఎస్జీఎఫ్ టైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించనుంది. ఈ సందర్భంగా కోచ్ కాంచీపురం మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో వినాయక నగర్ లోని బసవ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అమెచ్యూర్ తైక్వాండో చైర్మన్ బస్వాపురం లక్ష్మీనరసయ్య చేతులమీదుగా సాయి ప్రసన్నను శాలువా తో సత్కరించి అభినందించారు. జాతీయస్థాయిలోనూ మెడల్ సాధించి తిరిగి రావాలని ఆకాంక్షించారు.

## కుర్నాపల్లిలో బీహార్ హమాలీ గుండెపోటుతో మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



తనతోటి మిత్రులతో కలిసి భోజనం చేస్తుండగా ఒక్కసారిగా గుండెపోటు వచ్చి కుప్పకూలిపోయి ఓ బీహార్ హామాలి మృతి చెందిన ఘటన ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లి గ్రామంలో చోటు చేసుకొంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... పొట్టకూటి కోసం బీహార్ రాష్ట్రా నికి చెందిన వఖీల్ ముఖియా(34)అనే యువకుడు సొసైటీల్లో హమాలీ పని చేసేందుకు తనత మ్ముడితో పాటు గ్రామానికి చెందిన 12మందితో కలిసి కుర్నాపల్లి గ్రామానికి వచ్చా డు.ఈక్రమంలో ఆదివారం రాత్రి అందరూ కలిసి భోజనం చేస్తుండగా వఖీల్ ముఖియా ఒక్కసా రిగా గుండె నొప్పి వచ్చి కుప్పకూలిపోయాడు.దీంతో తోటి హమాలీలు వఖీల్ ముఖియాను హుటాహుటిన బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు పరీక్షించి గుండెపోటుతో అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు.మృతుని తమ్ముడు సుశీల్ కుమార్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.శవం పోస్టుమార్టం అనంతరం శవాన్ని బీహార్ రాష్ట్రనికి తరలించ నున్నట్లు తమ్ముడు సుశీల్ కుమార్,హమాలీలు తెలిపారు.

## పార్లమెంటరీ కన్వీనర్‌గా ఎన్నికైన వాసిరెడ్డి రామనాధం

**శుభాకాంక్షలు తెలియజేసిన బోనకల్ మండల కమిటీ**

టైమ్స్ ఆఫ్ వార్త- బోనకల్



తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షుల పదవీకాలం ఇటీవల ముగియటంతో సోమవారం తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల కు నూతన కన్వీనర్లను తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నియమించడం జరిగినది. ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ గా సీనియర్ నాయకులు వాసిరెడ్డి రామనాధం ను వరుసగా రెండోసారి నియమించడం జరిగినది. కన్వీనర్‌గా నియమితులైన వాసిరెడ్డి రామనాథం కు బోనకల్ మండల తెలుగుదేశం పార్టీ మండల కమిటీ శుభాకాంక్షలు తెలియజేశారు. వారు ఇలాంటి మరెన్నో పదవులు అవరోదించాలని, పార్టీకి వారి సేవలను అందించాలని కోరారు. కన్వీనర్ గా నియమించిన జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు,కు మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మున్సిపల్ కమిషనర్ మంద మకరంద్ బదిలీ కొత్త కమిషనర్ గా దిలీప్ కుమార్





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మంద మకరంద్ బదిలీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం సోమవారం తాజాగా 13 మంది ఐఏఎస్ లను బదిలీ చేస్తూ ఉత్తరువు జారీ చేసింది. అందులో భాగంగా నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న మంద మకరంద్ హైదరాబాద్ లోని సీసీఎల్ఏ కార్యాలయ ప్రాజెక్టు డైరెక్టర్ గా నియమిస్తూ బదిలీ చేసింది. ఆయన స్థానంలో మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా పరిషత్ సీఈఓగా విధులు నిర్వర్తిస్తున్న దిలీప్ కుమార్ ను నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ గా బదిలీ చేసింది. ఆయన స్థానంలో 2020 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన దిలీప్ కుమార్ కొత్తగా కమిషనర్ గా నిజామాబాద్ లో బాధ్యతలు స్వీకరించనున్నారు. అయితే బదిలీపై వెళ్లిన మకరంద్, ఆయన స్థానంలో బాధ్యతలు చేపట్టనున్న దిలీప్ మీరు ఇరువురు 2020 ఐఏఎస్ బ్యాచ్ కి చెందిన వారు కావడం విశేషం.

# నా భర్త మృతికి కారకులైన వారిపై కేసులు లేనట్లేనా

### తుంగతుర్తి పోలీస్ స్టేషన్లో పేదలకు అందని న్యాయం

### కేసు పెట్టి 13 రోజులు గడుస్తున్న పోలీసులు పట్టించుకోని వైనం

టైమ్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం తూర్పు గూడెం గ్రామంలో స్థానిక పెద్ద మనుషులు పంచాయితీ లో భాగంగా ఓ వ్యక్తిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయించగా అవమానానికి గురై పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జరిగి 13 రోజులు కావస్తున్న నేటి వరకు కూడా పూర్తిస్థాయిలో విచారణ చేయకపోగా, రాష్ట్ర, జిల్లా స్థాయి పోలీసులు అధికారులు పెద్దమనుషులకు అండదండగా ఉ ఒడదంతో పేదలకు న్యాయం జరుగుట లేదని శుక్రవారం రోజున జిల్లాస్థాయి పోలీస్ అధికారికి వినతి పత్రం అందజేసినప్పటికీ న్యాయం జరగకపోగా తన భర్త ఫోటోతో న్యాయం చేయాలని కోరుతూ ఇంటిముందు అనిత నిరసన వ్యక్తం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. తూర్పు గూడెం గ్రామం కుమ్మరి కులానికి చెందిన తాడూరి కృష్ణయ్య33 అదే గ్రామానికి చెందిన కాసురా బోయిన రేణుకతో అక్రమ సంబంధం ఉన్నదని స్థానిక గ్రామ పెద్ద మనుషులైన చిట్యాల రాఘవరెడ్డి ,తొట్ల శ్రీనివాస్, చెల్లగుల్ల వెంకన్న, చల్లగుల్ల రాములమ్మ, అవిలయ్య లు, రేణుకతో కావాలని పోలీస్ స్టేషన్లో అక్టోబర్ 15న ఫిర్యాదు చేయించారు. దీనితో మనస్థాపానికి గురై తన వ్యవసాయ భాగవద్దకు వెళ్లిన కృష్ణ పురుగుల మందు తాగి అపస్మారస్థితికి చేరుకున్నాడు. దీన్ని గమనించిన కుటుంబీకులు హుటాహుటిన మెరుగైన వైద్యం కోసం సూర్యాపేట ఏరియా దావకానకు తరలించారు. చికిత్స పొందుతూ ఈనెల 16 రాత్రి కృష్ణయ్య మృతి చెందాడు. కృష్ణయ్య జరిగిన సంఘటన మొత్తం రికార్డు చేసి సూర్యాపేట జడ్జికి ఇచ్చినట్లు సమాచారం. దీనితో భార్య అనిత పెద్దమనుషులు కావాలని తన భర్త పై అక్రమ సంబంధం ఉన్నట్లు మోపుతూ, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయించారు. దీనితోనే తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని, పెద్ద మనుషులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. దీనితో జరిగిన సంఘటనపై తుంగతుర్తి ఎస్సై ఏడుకొండలు పూర్తిస్థాయిలో విచారణ జరుగుతున్నట్లు తెలిపారు. ఏది ఏమైనా నేడు గ్రామాల్లో చిన్న చిన్న పంచాయతీలు లక్షల రూపాయలు ( ఎకరనమ్ )డిపాజిట్ పెట్టించి, ఆనందాలు పొందుతూ, డబ్బుల కోసం కక్కుర్తి పడడంతో అమాయక ప్రజలు మృతి చెందడం గమనార్ధం . జరిగిన సంఘటనపై మొదటగా స్థానిక పోలీస్ అధికారులు హడావుడి చేసి, తదనంతరం రాష్ట్ర జిల్లా స్థాయి పోలీస్ అధికారుల నుండి సిఫారసు రావడంతో మేమేమీ చేయలేము అని చేతులెత్తేశారు. ఈ సంఘటన జరిగి 13 రోజులు గడుస్తున్న నేటి వరకు స్థానిక పోలీసు అధికారులు, ఎటువంటి చర్యలు పూర్తిస్థాయిలో తీసుకోలేదని మృతి చెందిన తాడూరు కృష్ణయ్య భార్య అనిత, కుటుంబ సభ్యులు పైన పేర్కొన్న పెద్ద మనుషులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం డిఎస్పి ఆఫీసులో వినతి పత్రం అందించడ జరిగింది. దీనితో డిఎస్పి రెండు రోజుల్లో నీకు స్థానిక సీఐ న్యాయం చేస్తాడని చెప్పి వారిని వెళ్లగొట్టారు.నేటికీ మూడు రోజులు గడిచినప్పటికీ పోలీసుల నుండి ఎటువంటి సమాచారం రాలేదు .దీనితో ఆగ్రహించిన అనిత కుటుంబ సభ్యులు తమ ఇంటి ముందు కృష్ణయ్య ఫోటో పట్టుకొని నిరసన వ్యక్తం చేస్తూ పెద్ద మనుషులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరుతూ తమకు న్యాయం చేయవలసిందిగా వారు కోరుతున్నారు. గ్రామంలో ప్రస్తుతం పెద్ద మనుషులు దర్జాగా తిరుగుతూ ఉ ఒడగా, నోట్ల కట్టలు ఇస్తే తప్ప సామాన్యులకు న్యాయం జరగడం కష్టంగా మారిందని గ్రామస్తులు మేధావులు గుసగుసలాడుతున్నారు. జరిగిన సంఘటనపై రాష్ట్ర పోలీస్ అధికారులు విచారణ జరిపించి న్యాయం చేయాలని, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆపద కాలంలో స్నేహిరాలి కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్

మానవతా విలువలు కనుమరుగవుతున్న నేటి తరంలో తమ చిన్ననాటి పాఠశాల తరగతి విద్యార్థినీ ఆపదలో బాధపడుతూ ఉన్నారని తెలుసుకొని ఆర్థిక సహాయాన్ని అందించి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. వివరాలలోకి వెళ్తే నారాయణపురం మండల కేంద్రంలోని గంగమూల గ్రామానికి చెందిన కరంతోతు స్వరూప భర్త ఇటీవల అనారోగ్యం బారినపడి కొద్ది రోజుల క్రితం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న జనగాం గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2008-2009 బ్యాచ్ కి చెందిన తరగతి స్నేహితులు ఆదివారం తమ స్నేహితురాలిని వారి నివాసంలో కలుసుకొని పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు. రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని,25 కేజీల బియ్యం నిత్యవసర సరుకులు అందించి తమ ఔదార్యాన్ని చాటారు. తమ స్నేహితురాలుకి ఏ ఆపద వచ్చినా మేము ఉన్నామని ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.అనంతరం స్నేహితురాలు స్వరూప మాట్లాడుతూ మీతో పాటు కలిసి చదువుకున్న నన్ను గుర్తుంచుకొని ఆపదలో ఆదుకొని ఆర్థిక సహాయాన్ని అందించి నా కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాతి రాజ్ కుమార్, నాతి రాజు(బంగారు రాజు) స్వరూప వారి పిల్లలు తల్లి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఆవులను కోడె దూడలను తరలిస్తున్న డీసీఎం పట్టివేత

### తుంగతుర్తి ఎస్సై ఆర్ క్రాంతి కుమార్

టైమ్స్ అఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)





తుంగతుర్తి మండల కేంద్రంలో ఈరోజు అనగా తేదీ 28-10-2024 రోజున తెల్లవారుజామున ఐదు గంటల సమయంలో తుంగతుర్తి ఎస్ఐ గారు మరియు వారి సిబ్బందితో జాతీయ రహదారిపై పెట్రోలింగ్ చేయుచుండగా అన్నారం క్రాస్ రోడ్ వద్ద ఉండగా మద్దిరాల రోడ్డు వైపు నుండి అర్వపల్లి వైపు ఒక డీసీఎం వస్తుండగా అనుమానంతో పోలీసులు దానిని తనిఖీ చేయగా అందులో పశువులు కలవు వాటిని లెక్కించగా 30 కోడె దూడలు, 16 ఆవు దూడలు కలవు.వెంటనే అట్టి డీసీఎం డ్రైవర్ ను విచారించి తెలుసుకొనగా, రంగారెడ్డి జిల్లా అమనగల్ మండలం మేడిగడ్డ తండాకు చెందిన వడితా కుమార్ తండ్రి పత్య అను అతను నిన్నటి రోజు కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్ సంతలో అట్టి పశువులను కొని ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా దొంగతనముగా తుక్క గూడ సంతలో అధిక ధరలకు అమ్ముటకు తీసుకొని వెళ్ళుచున్నట్లు విచారణలో తెలిసినది. డీసీఎం యజమాని కుమార్ తన డ్రైవర్ కు అధికముగా డబ్బులు ఇచ్చి రవాణా చేయిస్తుండగా పట్టుబడి చేయడమైనది. పశువులను అక్రమ రవాణా చేయుచున్న పశువులను కొన్న యజమాని కుమార్ మరియు డ్రైవర్ ఎండి అన్వర్ పై కేసు నమోదు చేయనైనది. పై అధికారుల ఆదేశాల మేరకు పట్టుకున్న పశువులను సంరక్షణ నిమిత్తము గోశాలకు తరలించనైనది. ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా పశువులను అక్రమ రవాణా చేసినట్లయితే చట్టపైనమైన చర్యలు తీసుకోబడును. అని తుంగతుర్తి ఎస్ఐ తెలియజేశారు.

## గీత కార్మికుల సమస్యలను పరిష్కరించేంత వరకు నిరంతరం పోరాటం చేస్తాం






### కేజీ కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎంవి.రమణ


టైమ్స్ ఆఫ్ వార్త-మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

కల్లుగీతా కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకట రమణ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పెరమళ్ళ జగన్నాథం భవనంలో కేజీ కేఎస్ మానుకోట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యమగాని వెంకన్న, గౌని వెంకన్న అధ్యక్షతన సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎం వి రమణ హాజరై మాట్లాడారు. ప్రతి సొసైటీకి పది ఎకరాల భూమి ఇవ్వాలని ఎక్స్గ్రేషియా 10 లక్షలు ఇవ్వాలని గీత తాటి టాపర్ పెన్షన్ 5000 రూపాయలు ఇవ్వాలని. జిల్లా కేంద్రంలో నీరా ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని కోరారు.జిల్లా కేంద్రంలోని కురివి గేట్ సెంటర్ ని సర్వాయి పాపన్న సెంటర్ గా నామకరణ చేసి పాపన్న విగ్రహాన్ని ప్రతిష్టించాలని అన్నారు. ఉపాధి రక్షణ గీతా కార్మికుల ఐడి కార్డ్స్ సభ్యత్వం అందరికీ ఇవ్వాలని ప్రతి సొసైటీకి కమ్యూనిటీ హాల్ నిర్మించాలని ఇప్పటివరకు కల్లుగీత కార్మిక సంఘం అనేక విజయాలను సాధించిందని భవిష్యత్తులో గీత కార్మికుల సమస్యలను పరిష్కరించేంత వరకు నిరంతరం పోరాటం చేస్తూనె ఉంటుందని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న మాట్లాడుతూ జిల్లాలో మండల స్థాయి కమిటీలను నిర్మాణం చేస్తూ జిల్లా సదస్సు నవంబర్ 19న సిరోలు మండల కేంద్రంలో నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలో సభ్యత్వాలు నమోదు చేస్తూ భవిష్యత్తులో సర్వాయి పాపన్న విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ప్రతిష్టించే లాగా ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గునిగంటి మోహన్, జిల్లా సహాయ కార్యదర్శి మోడంవెంకటేశ్వర్లు, జిల్లా ఆఫీస్ బేరర్స్ పానుగంటి వీరస్వామి, బబ్బురి ఉప్పలయ్య, గుదే వెంకన్న, బొమ్మరి శ్రీకాంత్, దొనికెల్లి రామన్న,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గాడి పెల్లి శ్రీనివాస్, మొగుళ్ళ యాకన్న, రెడ్డి మల్ల శ్రీనివాస్, గాదె నాగేశ్వరరావు, నల్ల మాస శ్రీనివాస్, దొమ్మటి సోమయ్య, గునిగంటి మల్లయ్య, రాగి పెల్లి వెంకటేశ్వర్లు, గంధసిరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షునిగా గజం శ్రావణ్

### టి ఎస్ సివి రాష్ట్ర అధ్యక్షులు నర్రి స్వామి కురుమ

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్



తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్రస్థాయి కార్యకర్తల సమావేశం తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కంటెస్టెంట్ ఎంపీ అభ్యర్థి చౌటుప్పల్ కోర్ట్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సామాజిక చైతన్య వేదికను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడంలో భాగంగా గ్రామము పుట్టపాక ,మండలం నారాయణపురం నివాసి గజం శ్రావణ్ నీ తెలంగాణ సామాజిక చైతన్య వేదిక యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా నియమిస్తున్నట్లు ప్రకటిస్తూ నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది కాబట్టి గజం శ్రావణ్ ఈ సంస్థకు విశేషమైన సేవలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా టి ఎస్ సి వి విస్తరించడం కోసం కృషి చేయాలన్నారు బాధ్యతలు స్వీకరించిన గజం శ్రావణ్ మాట్లాడుతూ నర్రి స్వామి,కి రాష్ట్ర కార్యాలయంలో లో జరిగిన విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి ఘన స్వాగతం పలుకుతూ శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నాకు టీఎస్ ఏవి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బాధ్యతలని అప్పగించినందుకు నర్రి స్వామి,కి హృదయపూర్వక ధన్యవాదాములు నా శక్తి వంచన లేకుండా సంస్థ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు,దువ్వ నవీన్,అనిమల శ్రీరాము,ముసం చంద్రశేఖర్,రామ ప్రతిజ్ఞ చారి, తెలంగాణ సామాజిక చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు సింగం కృష్ణ, శ్రీరామ్ నరసింహ,జగన్, రేవనపల్లి బుగ్గ రాములు,గజం శ్రవణ్,పల్లె వెంకట్ రెడ్డి,దోటీ రమేష్, బొల్లేపల్లి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్మ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయునులకు సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్



తెలంగాణ రికాగ్నైసేడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా (ట్రస్మా)ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లో జరిగిన కార్యక్రమములో ఉత్తమ ఉపాధ్యాయులుగా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయునులు డి.పుష్పలత మరియు కే లావణ్య లను ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్.మధుసూదన్ మరియు జనరల్ సెక్రెటరీ రమేష్ రావు కలిసి వారిని సన్మానించడం జరిగింది. అనంతరం ఉత్తమ అవార్డులు పొందిన ఉపాధ్యాయినిలు మాట్లాడుతూ మాకు చాల సంతోషంగా ఉందని అలాగే ట్రస్మ ఆధ్వర్యంలో మా సేవాలు గుర్తించి మమ్ములను ఉత్తమా అవార్డు కు ఎంపిక చేసి సన్మానం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమ%శీ%లో కరస్పాండెంట్ కట్ల భాస్కరాచారి పాల్గొని అవార్డులు పొందిన ఉపాధ్యాయునీలను అభినందించారు.

## దళిత బంధు సమస్యపై జిల్లా కలెక్టర్ కలిసిన బిజెపి శ్రేణులు

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని





ఖమ్మం జిల్లా కలెక్టర్ని చింతకాని బిజెపి మండల అధ్యక్షులు కొండా గోపి అధ్యక్షతన చింతకాని మండలంలోని దళిత బంధు ను గత ప్రభుత్వంలోపైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం జరిగింది. దాదాపుగా చింతకాని మండలంలో దళిత కుటుంబాలు 3000 పైచిలుకు ఉన్నప్పటికీ, ఇంకా ఎంపిక చేసి దళిత బంధు రానటువంటి కుటుంబాలు సుమారుగా 800 పైచిలుకు దళిత కుటుంబాలకు రావాల్సి ఉన్నవి. కాబట్టి రెండో విడత దళిత బంధం నిధులు విడుదల చేయాలని ఈరోజు కలెక్టర్ ని వినతి పత్రం అందజేసి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వారు సానుకూలంగా స్పందిస్తూ అతి త్వరలోనే, వచ్చే నెలలో దళిత బంధు సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి మడుగుల చిన్ని కృష్ణ గారు , జిల్లా కార్యవర్గ సభ్యులు అనగాని రామారావు గారు, మండల యువమోర్చా ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి, దళిత బంధు బాధితులు వెంకయ్య, శ్రీను, సత్తెనపల్లి పల్లి రాజు, హనుమంతు, వెంకటేశ్వర్లు రామయ్య వీరితోపాటు సుమారుగా ఒక 50 మంది పై చిలుకు పాల్గొనడం జరిగింది.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
29-10-2024


## టైమ్స్ ఆఫ్ వార్త-కథనానికి స్పందన

# వెంపటి సంఘబంధం వన్‌లో గోల్మాల్

- ఈ వార్తకు స్పందించిన మండల అధికారి ఏ. పి.ఎం రాంబాబు
- సంఘ సభ్యులకు డబ్బులు ఇప్పిస్తానని హామీ

టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయం శనివారం సంఘ బంధం సభ్యులు నిరసన మండల అధికారి ఏపిఎం రాంబాబు వెంపటి ఐకెపి సెంటర్ వరి కొనుగోలు కేంద్రానికి రూ.4 లక్షల14వేలు మంజూరయ్యాయని ఆ నగదును వెంపటి గ్రామ వి.బి.కే దుబ్బాక విజయ లక్ష్మి వాడుకున్నారని ఆరోపంచారు. 2020-21 సంవత్సరంలో ఖరీఫ్ రబిలో వడ్లు సేకరించి జూలై 5,2022 కమిషన్ బాపతు డబ్బులు వచ్చాయని.సంఘబంధంలో సభ్యులమైన మాకు గత సంవత్సరము రెండు లక్షల రూపాయలు మా సంఘం సభ్యులకు ఇచ్చారు. ఇంకా రూ.2లక్షల 14వేలు డబ్బులు ఇవ్వకుండ మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయంలో సంఘం సభ్యులు అందరము ఏపిఎంకి రాతపూర్వకంగా వినతి పత్రం అందజేశాము. వెంటనే అధికారులు స్పందించి మా డబ్బులు మాకు ఇప్పించి ఆమెను సంఘ బంధం నుంచి తొలగించాలని సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. ఈ సమస్యను తుంగతుర్తి వెలుగు ప్రాజెక్టు అధికారి ఏ.పి.ఎం రాంబాబు ఈరోజు అనగా 28వ తారీఖున సోమవారం మా కార్యాలయంలో వెంపటి సంఘం 1 అధ్యక్షురాలు దుబ్బాక విజయలక్ష్మిని ఈ సంఘ బంధంలోని సభ్యులను పిలిపించి కార్యాలయంలో వారికి గతంలో వచ్చే రెండు లక్షల 14 వేల రూపాయలను రెండు మూడు రోజులలో ఇప్పిస్తానని సంఘబంధం సభ్యులకు భరోసా ఇచ్చారు.గత రెండు సంవత్సరాలు ఏమి జరిగిందన్నది నేను పూర్తిగా తెలుసు కొని ఆమెపై చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. దీనితో సంఘం సభ్యులు శాంతించారు మా డబ్బులు మాకు ఇవ్వక పోతే జిల్లా అధికారులకు తెలియపరుస్తామన్నారు. అదేవిధంగా ఆమెకు ఐకెపి కేంద్రాన్ని కూడా రద్దు చేయాలని గ్రామ సంఘం సభ్యులు సూచించారు తక్షణమే మండల ఏపిఎం వాటిని కూడా పరిశీలించి సరైన సమర్థులకు ఐకెపి కేంద్రాన్ని అప్పజెప్తామన్నారు. దీనితో మహిళలు శాంతించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పి.వినోద, టీ ధనమ్మ, పి ఉమా, కే ముత్తమ్మ, యాకమ్మ, పాల్గొన్నారు.

# 30న వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభం







అతిథులకు ఆహ్వాన పత్రికలు అందజేసిన కమిటీ సభ్యులు

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) కార్యాలయం ఈ నెల 30న ప్రారంభించనున్నట్లు ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఐత ప్రవీణ్ కుమార్, అధ్యక్షులు మల్లెపాక కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం హన్మకొండలో స్థానిక శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, ఇండస్ట్రియల్ బోర్డు మాజీ డైరెక్టర్ ఈగ మల్లేశం, టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్, ప్రముఖ న్యాయవాది నిమ్మాని శేఖర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు కొండేటి శ్రీధర్, వన్నాల శ్రీరాములు, బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ తదితరులను మర్యాద పూర్వకంగా కలిసి, ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రటరీ నాంపల్లి మల్లేశం, ఉపాధ్యక్షులు బుర్ర వెంకటరమణ, ట్రెజరీ పిట్టల భాస్కర్, ముఖ్య సలహాదారు బిర్రు కరుణాకర్, ప్రచార సమన్వయకర్త పసునూరి మురళి, కార్యవర్గ సభ్యులు గద్దం నాగరాజు, గద్దం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి పొంగిలేటి జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని




మండల పరిధిలోని నాగులవంచ గ్రామం లో రాష్ట్ర రెవెన్యూ ,సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగినాయి .పార్టీ నాయకుడు ఎల్లంపల్లి సతీష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచినారు. తర్వాత మహిళలకు జాకెట్లు పంపిణీ చేసినారు .కార్యక్రమానికి పెద్ద ఎత్తున పొంగిలేటి అభిమానులు వచ్చినారు కార్యక్రమా ల్లో అంబటి శాంతయ్య, తన్నీరు చిన్నబ్బాయి, ఎల్లంపల్లి అప్పారావు, నెల్లూరి రమేష్ , జొన్నలగడ్డ సందీప్ రెడ్డి, జింజుపల్లి నారాయణ,కంభం శేషయ్య, అమరబోయిన నాగరాజు, ఏసు లక్ష్మయ్యతదితరులు పాల్గొన్నారు.

## విషవాయులతో చిమ్ముతున్న విద్య హెర్బల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ

పట్టించుకోని అధికారులు భయాందోళనలో ప్రజలు

టైమ్స్ ఆఫ్ వార్త-మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని విద్య హెర్బ్స్ ప్రవేట్ మిర్చి ఫ్యాక్టరీ నుండి వేలువడే విష వాయువులు గాలిలో కలసి వాతావరణం కలుషితమై మరిపెడ గ్రామ ప్రజల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తుందని గ్రామస్తులు మిర్చి ఫ్యాక్టరీ ముందు ధర్నాకు దిగారు.వారు మాట్లాడుతూ గత 8 నెలల నుండి విపరీతమైన ఘాటుతో ఇళ్లల్లో ఉ ఒడలేకపోతున్నామన్నారు. గాలిని పీల్చుకోవడం వలన చిన్నపిల్లలు అనారోగ్యాలకి గురవుతున్నారని వయసు పైబడిన వారు శ్వాస తీసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు..తక్షణమే జిల్లా కలెక్టర్ , అధికారులు, స్పందించాలని మరిపెడ గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## నేడు మండలంలో పర్యటించనున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

26 కోట్లతో బోనకల్ మండలం రావినూతల గ్రామం నుంచి పొద్దుటూరు వరకు 11 కిలోమీటర్ల ఆర్ అండ్ బి రోడ్డు విస్తరణ పనులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు, అన్ఆర్థిక ప్రణాళిక, విద్యుత్ శాఖ మంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క మం గళవారం ఉదయం 10:30 గంటల కు రావి నూతలలో శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు తెలిపారు.

## నిషేధిత బెల్లందందా



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మానుకోట జిల్లా మరిపెడ మండలంలోనితానంచర్ల శివారులో సోమవారం రోజున మధ్యాహ్నం పోలీసులు వాహనాల తనిఖీ చేపడుతుండగా, నిషేధిత నల్ల బెల్లం, పట్టిక దందా బట్టబయలైంది. రెండు ట్రాలీలు నల్ల బెల్లం, పట్టికతో సాగరమథనం చేస్తున్నట్టుగా దూసుకుపోతుండగా పోలీ సులు వాటిని అడ్డుకున్నారు. ట్రాలీలను తనిఖీ చేయగా అందులో 8 క్వింటాళ్ల నల్ల బెల్లం (విలువ 80,000 రూపాయలు), 60 కేజీల పట్టిక (విలువ 6,000 రూపాయలు) బయట పడ్డాయి. ఈ నల్ల బెల్లం దందాలో ముగ్గురు వ్యక్తులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. వారి లో ఐతరాజ్ మధు (తండ్రి ఉప్పలయ్య, గ్రామం పెద్దనేమిల), మాలోత్ సైదులు (తండ్రి మల్సూ ర్, గ్రామం కోట్య తండా శివారు జాల్ తండా), బోలక నాగన్న (తండ్రి మల్లయ్య, గ్రామం పెద్దనేమిల) ఉన్నారు.

## రాజ్ పాకాలకు హైకోర్టులో ఊరట

(మొదటి పేజీ తరువాయి)..

స్నేహితులకు విందు ఏర్పాటు చేయగా పోలీసులు అక్రమంగా తన ఇంట్లోకి ప్రవేశించి తప్పుడు కేసు బనాయించారని రాజ్ పాకాల తరపు న్యాయవాది కోర్టుకు వివరించారు. నిందితుడు ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు బావమరిది కావడంతో అధికార పార్టీ పెద్దల రాజకీయ కక్షసాధింపుతో తప్పుడు కేసు నమోదు చేసినట్టు న్యాయవాది వివరించారు. అక్కడ జరిగిన విందులో డ్రగ్స్ లభించలేదని ఇద్దరు ఎక్సైజ్ అధికారులు మీడియాకు వెల్లడించిన వివరాలను కోర్టు దృష్టికి న్యాయవాది తీసుకెళ్లారు. అక్కడ జరిగిన విందులో ఒక వ్యక్తికి డ్రగ్స్ సేవించినట్టు పరీక్షలో తేలితే, పోలీసులు రాజ్ పాకాలను నిందితు డిగా చేర్చారని కోర్టుకు వివరించారు. రాజకీయ దురుద్దేశంతోనే కేసు పెట్టారని, సోమవారం ఉదయం 9.30కి నోటీసులు పంపించి 11 గంటలకు విచారణకు రమ్మన్నారని కోర్టు దృష్టికి తీసుకవచ్చారు.

# గృహ విద్యుత్ చార్జీలు పెరగలే!

(మొదటి పేజీ తరువాయి)..



విద్యుత్ చార్జీలు ఏ కేటగిరిగిలో కూడా పెంచడం లేదని స్పష్టం చేశారు పౌల్ట్రీ ఫామ్, గోట్ ఫామ్‌లకు రూ.100 పెంచాలని ప్రతిపాదనలు వచ్చాయని దాన్ని ఆమోదించలేదని చెప్పారు. పరిశ్రమలకు ఎల్‌టి3 150 ఫిక్స్‌డ్ చార్జీలు పెంచాలని డిస్కమ్‌ల నుంచి ప్రతిపాదన వచ్చిందని దాన్ని 100కు కమిషన్ పరిమితం చేసిందని తెలిపారు. హెచ్‌టి కేటగిరిలో విద్యుత్ చార్జీల పెంపునకు తిరస్కరించామని చెప్పారు. 132 కెవిఏ, 33 కెవిఏ, 11 కెవిఏ కేటగిరీల్లో గతంలో ఎలా ఉన్నాయో అదే మాదిరిగానే విద్యుత్ చార్జీలు ఉంటాయని చైర్మన్ స్పష్టం చేశారు. స్థిర చార్జీలు రూ.10 యాదాతథంగా ఉంటుందని. చార్జీల సవరింపు వల్ల వినియోగదారులపై ఐదు నెలల కాలానికి రూ.30 కోట్ల భారం పడుతున్నందున డిస్కంల ప్రతిపాదనలను ఆమోదించలేదని వెల్లడించారు. విద్యుత్ సంస్థల ఆర్థిక స్థితిగతులు, వినియోగదారులు, ప్రభుత్వ సబ్సిడీ దృష్టిలో పెట్టుకొని కమిషన్ నిర్ణయం తీసుకుందని తెలిపారు. లిఫ్ట్ ఇరిగేషన్ కోసం రూ.270 ఫిక్స్‌డ్ చార్జీలను పెంచాలని వచ్చిన ప్రతిపాదనను ఆమోదించామని తెలిపారు. డొమెస్టిక్ కేటగిరీ 1 హార్టికల్చర్ వంటి వాటిని 15 హెచ్‌పి నుంచి 20 హెచ్‌పికి పెంచామని, ఎల్‌పి ఈవి ఛార్జింగ్‌లపై ఎలాంటి చార్జీలు ఉండవని కమిషన్ చైర్మన్ స్పష్టం చేశారు.

### గృహ వినియోగదారులకు కనీస చార్జీలు తొలగించాం

గృహ వినియోగదారులకు కనీస చార్జీలు తొలగించామని చైర్మన్ పేర్కొన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్‌కు కమిషన్ ఆమోదించిందని తెలిపారు. రాత్రి 10 నుంచి ఉదయం 6 గంటల వరకు నాన్ పీక్ అవర్‌లో రూపాయి నుంచి 1.50 రాయితీ పెంచామని, టైమ్ ఆఫ్ డే లో పీక్ అవర్‌లో ఎలాంటి మార్పు చేయలేదని వివరించారు. చేనేత కార్మికులకు హర్స్ పవర్‌ను పెంచామని చెబుతూ పది హెచ్‌పి నుంచి 25 హెచ్‌పికి పెంచేందుకు ఆమోదించినట్లు ఈఆర్సీ చైర్మన్ స్పష్టం చేశారు. కాగా గ్రిడ్ సపోర్ట్ చార్జీలను కమిషన్ ఆమోదించిందని తెలిపారు. అలాగే రూ.11,499.52 కోట్లు ప్రభుత్వం సబ్సిడీగా ఇచ్చిందని చెప్పారు. డిస్కంలు రూ.57,728.90 పిటిషన్ వేస్తే కమిషన్ రూ.54,183.28 కోట్లు ఆమోదించిందని తెలిపారు. ప్రభుత్వం నుంచి డిస్కంలకు రూ. 25వేల కోట్లు రావాల్సి ఉందని, డిస్కంలకు చెల్లించాల్సిన బకాయిలు ప్రభుత్వ సంస్థల నుంచి రప్పించుకోగలిగితే నష్టాల నుంచి బయటపడతాయని నియంత్రణ మండలి సూచించిందని చైర్మన్ శ్రీరంగరావు చెప్పారు.